క్లుప్తంగా

30న ప్రజావేదిక

ఏ.కొండూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కేఏఎస్ రవికాంత్‌ బుధవారం తెలిపారు. ఈ నెల 12 నుంచి 29వ తేదీ వరకు గ్రామాల్లో జరిగిన 15వ విడత సామాజిక తనిఖీల్లో గుర్తించిన అంశాలపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వెలుగు, హౌసింగ్, వెటర్నరీ, ఫారెస్టు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ఎంపీపీ గ్రాంటుతో బోరు నిర్మాణం



లక్ష్మీపురం(తిరువూరురూరల్): మండలంలోని లక్ష్మీపురం శివారు రాయగూడెంలో తాగునీటి సమస్య నివారణకు మండల పరిషత్ నిధులతో బోరు నిర్మాణం చేపట్టారు. ఇటీవల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యురాలు మామిడి కోటేశ్వరి విజ్ఞప్తి మేరకు బోరు నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. బోరు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ గొల్లమండల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు కోటేశ్వరి ప్రారంభించారు.

మణికంఠునికి ప్రత్యేక అభిషేకాలు



ఆగిరిపల్లి: స్థానిక సత్రం సెంటర్లోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్ప మాలాధారులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెజవాడ శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు పంచామృతాలతో స్వామికి అభిషేకాలు, విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాస్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

పోలవరంలో కంటి వైద్య శిబిరం

చాట్రాయి: సత్యసాయి సేవా ట్రస్టు సేవలు అభినందనీయమని చాట్రాయి జెడ్పీటీసీ సభ్యురాలు చెలికాని అనూషా తెలిపారు. పోలవరం గ్రామంలో శ్రీసత్యసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నూజివీడు గిఫర్డ్ మెమోరియల్ కంటి ఆస్పత్రి వారి సహకారంతో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం 33 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు కంటి వైద్యులు దత్తు తెలిపారు. కార్యక్రమంలో పోలవరం పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ, ట్రస్టు అధ్యక్షుడు జె.రంగారెడ్డి, కె.శ్యామ్‌ప్రసాదు, మధుసూదనరావు పాల్గొన్నారు.

వికసిత భారత్ సంకల్ప యాత్ర



మూలపాడు(ఇబ్రహీంపట్నం): మండలంలోని మూలపాడులో గ్రామ సర్పంచ్ చింతల భూలక్ష్మి అధ్యక్షతన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం బుధవారం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈఓపీఆర్డీ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణలో కార్డు ద్వారా రూ.5లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ అందుబాటులో ఉంటుందన్నారు. మన సంకల్పం వికసిత భారత్ క్యాలెండర్ ఆవిష్కరించారు.

ఒడిదుడుకులు ఎదుర్కోవడంపై అవగాహన

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఉద్యోగం చేసే మహిళలు జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వీరరాఘవయ్య అన్నారు. నగరంలోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న వీరరాఘవయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధికి, కుటుంబంలో మెరుగైన జీవనానికి మహిళలు తప్పనిసరిగా ఉద్యోగం చేయాలన్నారు. నేడు ఉద్యోగం చేస్తున్న మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరిస్తూ, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన విధానాలు వివరించారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం ఆంధ్రా’ పోటీలు

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు రెండోరోజు బుధవారం వివిధ గ్రామాల్లో ఉత్సాహంగా సాగాయి. ఇబ్రహీంపట్నం, కొండపల్లి, కొటికలపూడి, గుంటుపల్లి తదితర గ్రామాల్లో బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషులు, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర పోటీలు నిర్వహించారు. క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీగా తలపడ్డారు. తొమ్మిది గ్రామ పంచాయతీల పరిధిలో 11 సచివాలయాల్లో 26 రకాల గేమ్స్ నిర్వహించినట్లు ఎంపీడీఓ రామకృష్ణనాయక్ తెలిపారు. 174 మంది క్రీడాకారులు ఇప్పటి వరకు పాల్గొన్నారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, 1,2,3,4 సచివాలయ ఉద్యోగులు క్రీడలను పర్యవేక్షించారు.

యువతలో ప్రతిభను గుర్తించేందుకే ‘ఆడుదాం ఆంధ్రా’

చంద్రాల(మైలవరం): గ్రామీణ ప్రాంత యువతలో ప్రతిభను గుర్తించి వారిని తీర్చిదిద్ది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పంపించేందుకు ముఖ్యమంత్రి జగన్ ఆడుదాం ఆంధ్రా పోటీలు ఏర్పాటు చేసినట్లు చంద్రాల సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి తెలిపారు. మైలవరం మండలం చంద్రాల జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జే గంగాధరరావు, పాఠశాల హెచ్ఎం వరదా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: జి.కొండూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో రెండో రోజు బుధవారం కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. 37 జట్లు పాల్గొనగా 260 మంది క్రీడాకారులు పోటీపడినట్లు ఎంపీడీఓ అనురాధ తెలిపారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: మండలంలో 15 గ్రామ సచివాలయాల పరిధిలో ఆయా గ్రామాల్లో కబడ్డీ పోటీలు బుధవారం నిర్వహించారు. నరసాపురం జెడ్పీ హైస్కూల్లో కబడ్డీ పోటీలను ఎంపీడీఓ వెంకటరమణ సందర్శించారు. మండలంలో 47 టీంలు కబడ్డీ పోటీలలో పాల్గొన్నారని ఎంపీడీఓ తెలిపారు. గురువారం ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



నరసాపురంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ముసునూరులో..

ముసునూరు: ఆడుదాం ఆంధ్రా క్రీడలతో పల్లెల్లో పండగ సందడి నెలకొందని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో ముసునూరు, చెక్కపల్లి, రమణక్కపేట, గుళ్లపూడి, వేల్పుచర్ల హైస్కూళ్లలోని క్రీడా ప్రాంగణాల్లో జరుగుతున్న క్రీడా పోటీలను బుధవారం నాయకులు సందర్శించారు. రమణక్కపేటలో పీడీ వాకా నాగరాజు, చెక్కపల్లిలో పీడీ మల్లేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరుగుతున్న షటిల్, క్రికెట్ పోటీలను నాయకులు పరిశీలించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, సర్పంచ్‌లు ధనలక్ష్మి, ఎస్.సత్యనారాయణ, పి.సత్యనారాయణ, పేరం కృష్ణ, శ్రీదేవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి ఉండాలి

ఆగిరిపల్లి: ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు తెలిపారు. సూరవరంలోని క్రీడా పోటీలను బుధవారం ఆయన పరిశీలించారు. ఆగిరిపల్లి, ఈదులగూడెం, సూరవరం, అడవి నెక్కలంలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈదరలో షెడ్యూల్ ప్రకారం గురువారం పోటీలను నిర్వహిస్తామని ఎంపీడీఓ శంకరరావు తెలిపారు.



మైలవరం మండలం చంద్రాల జెడ్పీ హైస్కూల్లో క్రీడలను ప్రారంభించిన గంగాధరరావు



ఇబ్రహీంపట్నం ఎంపీపీ కార్యాలయం వద్ద షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు



కవులూరు జెడ్పీ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు



సూరవరంలో క్రీడా పోటీలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు



ముసునూరు మండలం రమణక్కపేటలో షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11కేవీ అయ్యప్ప స్వామి టెంపుల్ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం ఎనిమిది నుంచి 10 గంటల వరకు గొల్లపూడి పంచాయతీ ఆఫీస్ ఏరియా, వేణుగోపాల్ స్వామి టెంపుల్, గంగానమ్మ టెంపుల్, సాయి దుర్గ అపార్ట్‌మెంట్ ఏరియా వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

అయోధ్య రామయ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు



జి.కొండూరు: దేశ వ్యాప్తంగా ప్రజలకు పంపిణీ చేసేందుకు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలకు జి.కొండూరులో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైలవరం నుంచి రెండు బిందెలలో తీసుకొచ్చిన శ్రీరాముడి అక్షింతలను గ్రామంలో ఊరేగించిన స్థానిక రామాలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి రామకృష్ణాచార్యులచే ప్రత్యేక పూజలు జరిపించారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన సీఎం



విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న దృశ్యం



రమణక్కపేటలో ట్యాబ్‌లు, స్టడీ మెటీరియల్ పంపిణీ



గోపవరంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

నూజివీడు: పేద పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని పోతురెడ్డిపల్లి సర్పంచ్ తగరం సుజాత అన్నారు. గ్రామంలోని యూపీ స్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వైస్ ఎంపీపీ అక్కినేని శ్రీవాణి మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందించి వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.జయమణి, ఉపసర్పంచ్ అక్కినేని రాము, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు ఈపిచర్ల డేవిడ్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ముసునూరు: జగనన్న ప్రభుత్వం ముందు చూపుతో అందిస్తున్న ప్రతి పథకాన్ని విద్యార్థులు సమర్థంగా వినియోగించుకోవాలని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్ పిలుపునిచ్చారు. రమణక్కపేట, గోపవరం జెడ్పీ హైస్కూళ్లలో హెచ్‌ఎంలు రామకృష్ణారావు, నాగేంద్రరావు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ విద్యాశాఖ అందజేసిన స్ఫూర్తి మెటీరియల్స్ పంపిణీ చేశారు. అలాగే 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, సర్పంచ్‌లు ధనలక్ష్మి, కంచర్ల వాణి, ఉప సర్పంచ్ రంగు సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు కరంచంద్ గాంధీ, వెంకట్రావు పాల్గొన్నారు.

చంద్రాలలో..

చంద్రాల(మైలవరం): పేద పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో పలు అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు తెలిపారు. మైలవరం మండలం చంద్రాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక 10వ తరగతి విద్యార్థులకు అందజేసిన జగనన్న స్ఫూర్తి- భవితకు భరోసా అనే పేరుతో వచ్చిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం నాగులూరు జెడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేస్తూ, పేద విద్యార్థుల చదువుల విషయంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముదగాణ నాగబాబు, సినియర్ నాయకులు రామినేని వీరస్వామినాయుడు, కలకొండ రామారావు, కలకొండ ప్రసాద్, కలకొండ గోపాలకృష్ణ, కలకొండ రవి కుమార్, బజారు బుజ్జి, మల్లెల కొండలరావు, గంగరాజు, ఎంపీడీఓ బి.విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెం మండలం నాగులూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ విజయభాస్కరరెడ్డి



మైలవరం మండలం చంద్రాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్టడీ మెటీరియల్ అందజేత

ప్రభుత్వ దృష్టికి అంగన్‌వాడీల సమస్యలు



అంగన్‌వాడీ వర్కర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి



నూజివీడులో అంగన్‌వాడీ వర్కర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

తిరువూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలు వివరించారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ చెల్లింపు, పదవీ విరమణ అనంతరం పెన్షన్ సదుపాయం తదితర కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

నూజివీడులో..

నూజివీడు: అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు బుధవారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వారందరూ తనను కలిసి వినతిపత్రాన్ని అందజేయవచ్చని ప్రతాప్ తెలపడంతో పోలీసులు అంగన్‌వాడీ వర్కర్లకు అనుమతిచ్చారు. దీంతో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజు, ఎన్ఆర్ హనుమాన్లు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి ఉచిత గైడెన్స్

లబ్బీపేట(విజయవాడతూర్పు): యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూలకు వెళ్లే అభ్యర్థులకు సీనియర్ ఐఏఎస్ , ఐపీఎస్ అధికారులతో ఉచితంగా మాక్ ఇంటర్వ్యూస్, ఇంటర్వ్యూ గైడెన్స్ ఇవ్వనున్నట్లు శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ ఎండీ తోట శరత్‌చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఎంజీరోడ్డులోని తమ సంస్థలో బుధవారం మీడియాతో మాట్లాడారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ వంటి ఉన్నత సర్వీసులు లక్ష్యాలను నెరవేర్చుకునేలా అభ్యర్థులకు తమ సంస్థలో సీనియర్ అధికారులతో తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మాజీ చీఫ్ సెక్రటరీ కేఎస్ కుమార్, మాజీ అదనపు డీజీపీ జీహెచ్‌పీ రాజు, అడిషనల్ డీజీపీ శంఖబ్రతాలతో పాటు మరికొందరు ఆఫీసర్స్‌లో కలిసి బెంజి సర్కిల్ బ్రాంచ్‌లో ఈ నెల 30 నుంచి ఉచితంగా మాక్ ఇంటర్వ్యూస్, ఇంటర్వ్యూ గైడెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి 94941 88688 నంబరులో కానీ, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వెబ్‌సైట్‌లో ఉచితంగా లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చునని సూచించారు.

అధిక దిగుబడుల సాధనపై రైతులకు అవగాహన

ఏ.కొండూరు: అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జాతీయ పత్తి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ భాగ్యలక్ష్మి అవగాహన కల్పించారు. మండలంలోని చీమలపాడులో బుధవారం డాక్టర్ కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు శాస్త్రవేత్తలు క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. పత్తిపంటలను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పత్తిలో చేపట్టిన అధిక సాంద్రతతో విత్తే పద్ధతి పెరుగుదలను నియంత్రించే రసాయనం మెపీ క్వాట్ క్లోరైడ్ ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. నాణ్యమైన ఉత్పత్తిని సాధించేందుకు చేపట్టిన ప్రక్రియ ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్రాంత రైతులందరికీ అవగాహన కల్పించి పొలాల్లో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గులాబి రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కేఎల్ రావు, ఎస్ కృష్ణంరాజు, ఏఓ టిప్పు సుల్తాన్, ఏఈఓ రామచంద్రరావు, జెడ్పీటీసీ భూక్య గనియా, సర్పంచ్ మోర్ల లక్ష్మి పాల్గొన్నారు.



పత్తిలో అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మేడూరులో ముగిసిన సప్తాహం



మేడూరులో పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు



ఇరుముడితో హనుమత్ దీక్షాపరుల గిరి ప్రదక్షణ

మేడూరు(గంపలగూడెం): జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన గంపలగూడెం మండలం మేడూరు వీరాంజనేయస్వామి ఆలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 46వ హరే రామ నామ సప్తాహ మహోత్సవం బుధవారం పూర్ణాహుతితో ముగిసింది. గణపతి పూజతో చివరి రోజు ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కోమందూరి రామచంద్రచార్యులు, అర్చక బృందం ప్రారంభించారు. హనుమత్ దీక్షాపరుల ఇరుముడి, గిరి ప్రదక్షణ అనంతరం దీక్ష విరమణ చేశారు. కార్యక్రమం ముగింపుగా పూర్ణాహుతి నిర్వహించి లోక కల్యాణార్థం స్వామి శాంతి కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రామకృష్ణ, పాలకవర్గ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

కవులు ప్రపంచ శాంతిలో భాగస్వాములు కావాలి



రైటర్స్ మీట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ బాలకృష్ణ కుర్వే, రవికుమార్ కలిమిశ్రీ

విజయవాడ కల్చరల్: కవులు, రచయితలు ప్రపంచ శాంతిలో భాగస్వాములు కావాలని నోబుల్ పీస్ ప్రైజ్ సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ బాలకృష్ణ కుర్వే అన్నారు. నవభారత నిర్మాణ సంఘం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఫర్ పీస్ డిటైర్‌మెంట్ అండ్ ఎన్విరాల్‌మెంట్ ప్రొటెక్షన్, గాంధీదేశం సోషల్‌వెల్‌ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం రైటర్స్ మీట్, కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కుర్వే మాట్లాడుతూ నేడు ప్రపంచం మొతం ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని తెలిపారు. మానవాళిని కాపాడాల్సిన బాధ్యత కవులు మీద ఉందన్నారు. ప్రజలను చైతన్య పరిచే రచనలు రావాలని అందుకోసం కవులు కృషి చేయాలన్నారు. నవభారత నిర్మాణ సంఘం చైర్మన్ సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ కవులు సమాజంలో భాగస్వాములని సమాజం కోసం సాహితీ సృజన చేయాలని సూచించారు. మల్లె తీగ సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఘంటా విజయకుమార్, భాషా పరిశోధకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, సాహితీవేత్తలు సత్యస్వాతి, పంతుల వెంకటేశ్వరరావు, చిత్రకారుడు కళాసాగర్ ప్రసంగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు స్వీయ కవితా గానం చేశారు. నిర్వాహకులు వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

సాంస్కృతిక రంగ అభివృద్ధికి కృషి

విజయవాడ కల్చరల్: సాంస్కృతిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు అన్నారు. తెలుగు కళావాహిని, శ్రీ కళాభారతి, జీఆర్‌కే పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రతినిధుల ఆత్మీయ సమావేశం, సినీ సంగీత విభావరి సౌత్ సెంట్రల్ రైల్వే సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన షబానాకు ఆత్మీయ సత్కర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. చిట్టిబాబు మాట్లాడుతూ కళాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరముందని తెలిపారు. గాయని మల్లాది స్వాతి మాట్లాడుతూ కళాకారులు సాంస్కృతిక రాయబారులని చెప్పారు. సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, బీవీ వీరభద్రరావు ప్రసంగించారు. నిర్వాహకులు షబానాను సత్కరించారు. శ్యాంప్రసాద్, దుర్గానాగమణి, డేవిడ్‌రాజు, శ్రావణి చిత్ర గీతాలను ఆలపించారు.